క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 7న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. హనుమకొండ చౌరస్తా, హనుమకొండ జిల్లా బస్‌స్టేషన్, కుడా కాంప్లెక్స్, కాకాజీ కాలనీ, గాంధీనగర్, కాంగ్రెస్ భవన్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం

హన్మకొండ కల్చరల్: తత్వవేత్త, సంఘసంస్కర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు బుధవారం నిర్వహించనున్నారు. భద్రకాళి దేవాలయం సమీపంలోని మాత గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మధ్యాహ్నం 2గంటలకు అన్నప్రసాదాల వితరణ ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మారేడోజు సదానందచారి, పెంటయ్యచారి ఒక ప్రకటనలో తెలిపారు.

9న రాణా ప్రతాప్‌సింగ్ జయంతి



నయీంనగర్: దేశభక్తుడు, త్యాగశీలి మహారాణా ప్రతాప్‌సింగ్ జయంతి ఉత్సవాలను ఈనెల 9న బొందిలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పద్మాక్షి దేవాలయం రోడ్డు రాధాస్వామి దేవాలయం వద్ద నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు రణబీర్ సింగ్, ప్రధాన కార్యదర్శి మోతీసింగ్ తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పతాకావిష్కరణ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం రాధాస్వామి దేవాలయం నుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు బైక్ ర్యాలీ ఉంటుందని, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజ్‌పుత్ పరివార్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో ఉత్సవ కమిటీ చైర్మన్ నరేష్‌కుమార్ సింగ్, రూప్‌సింగ్ పాల్గొన్నారు.

పోచమ్మగుడి హుండీ లెక్కింపు



వరంగల్: నగరంలోని కాశిబుగ్గ 19వ డివిజన్‌లోని పోచమ్మగుడి దేవాలయంలో గతేడాది నిర్వహించిన ఉత్సవాలకు సంబంధించిన హుండీని ఆలయ అభివృద్ధి కమిటీ, కుమ్మరి పూజారుల ఆధ్వర్యంలో లెక్కించగా, రూ.1,21,208 ఆదాయం వచ్చిందని కమిటీ అధ్యక్షుడు చింత కృష్ణ తెలిపారు. ఈఓ శేషగిరి, ప్రధాన పూజారి ఓరుగంటి రాజేందర్, కూచన రవీందర్, బొల్లోజు అశోక్‌కుమార్, కందికొండ కుమారస్వామి, రాయపుర సమ్మయ్య, సత్యనారాయణ, యాదగిరి, ఉపేందర్, ప్రవీణ్, సమ్మక్క, రజిత పాల్గొన్నారు.

అస్తమాపై మెడికవర్ వాకథాన్



కాజీపేట అర్బన్: ప్రపంచ అస్తమా దినోత్సవం సందర్భంగా మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అస్తమాపై అవగాహన కల్పించేందుకు ఆస్పత్రి నుంచి న్యూశాయంపేట చౌరస్తా వరకు వాకథాన్ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఊపిరితిత్తులు మానవ శరీరంలో కీలకమైనవని, ఈక్రమంలో పొగతాగే అలవాటు మానుకోవాలని వైద్యుడు పూర్ణచందర్ రెడ్డి సూచించారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు సునీల్, అరుణ్, సిబ్బంది నమ్రత, హరినాథ్ గుప్తా, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల అసంతృప్తి ప్రభుత్వానికి మంచిది కాదు

మడికొండ: ఉద్యోగుల అసంతృప్తి ప్రభుత్వానికి మంచిది కాదని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె చంద్రయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరంతరం ప్రజల కోసం, ప్రభుత్వం కోసం కష్టపడుతూ రాజ్యాంగబద్ధంగా, హక్కుగా రావాల్సిన కరువు భత్యం పీఆర్సీ ప్రయోజనాలు కావాలని అడిగితే, పది లక్షల మందితో సభ పెట్టి వారినే అడుగుదామన్న ముఖ్యమంత్రి మాటలు బాధాకరమని తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఆరునెలల్లో పీఆర్సీ అమలు చేస్తామన్న ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని పేర్కొన్నారు. మొదటి తేదీన వేతనాలు తప్ప ఇప్పటివరకు ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని చంద్రయ్య తెలిపారు.

వైద్యులను సస్పెండ్ చేయాలి

కమలాపూర్ : మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రసవానికి వచ్చిన గర్భిణీ తిరుమలకు ప్రసవానంతరం గేజ్ ప్యాడ్ తీయకుండానే కుట్లేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులు, సిబ్బందిని సస్పెండ్ చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.

మామునూరు రోడ్లపై చెత్తాచెదారం

- రోగాల బారిన ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- శుభ్రం చేయాలని కోరుతున్న స్థానికులు





మామునూరు అంతర్గత రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలు

మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరు గ్రామంలోని అంతర్గత రోడ్లపై వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని వేస్తున్నారు. అంతర్గత విధుల్లో సేకరించిన చెత్తను జనావాసాల మధ్యలో, రోడ్లపై డంప్ చేస్తున్నారు. దాంతో దుర్వాసనతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పందులు, దోమలు, ఈగల స్వైర విహారంతో రోగాల బారిన పడుతున్నామని వారు చెబుతున్నారు. చెత్త డంపింగ్ కేంద్రాలను తొలగించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

లక్ష్మీపురం వ్యాపారుల సంఘం ఎన్నిక



వ్యాపారుల సంఘం నూతన కమిటీ సభ్యులు

వరంగల్: వరంగల్ లక్ష్మీపురంలోని కూరగాయల మార్కెట్ వర్తక, వ్యాపారుల నూతన కమిటీని స్థానిక కార్పొరేటర్, వ్యాపారి చింతాకుల అనిల్‌కుమార్ అధ్యక్షతన, సోలా శ్రీను, కర్ర నాగేశ్వర్‌రావు సమక్షంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జారతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గులాం సర్వర్ మున్నాబాయ్, కోశాధికారిగా మల్లూరి బాబూరావు ఎన్నికయ్యారు. సమావేశంలో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, జారతి రమేష్‌బాబు, చింతాకుల సునీల్, బేతి రాజు, జారతి వెంకట్, నాగరాజు, బిట్ల కృష్ణ, భక్షుల నవీన్, కొండా హరి, మహేష్, సురం రాజేందర్, కరుణాకర్, వ్యాపారులు పాల్గొన్నారు.

మారిన సంఘం..

లక్ష్మీపురం కూరగాయల కమీషన్ వ్యాపారుల సంఘం కాస్తా వర్తక, వ్యాపారుల సంఘంగా మారింది. కమీషన్ వ్యాపారుల సంఘంలో కేవలం కమీషన్ వ్యాపారులే ఉండగా, ప్రస్తుతం జరిగిన సమావేశంలో కమీషన్ వ్యాపారులతో పాటు హోల్‌సేల్, మినీ హోల్‌సేల్, ప్లాట్లకు చెందిన వ్యాపారులు కూడా పాల్గొన్నారు. కాగా, ఈ కమిటీకి ఎన్నికలు నిర్వహించకుండా ఏకపక్షంగా ఏకగ్రీవం చేయడంపై పలువురు కమీషన్ వ్యాపారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ మేన శ్రీను



హసన్‌పర్తి: రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ మేన శ్రీను సూచించారు. హసన్‌పర్తి మండలం జయగిరి, మడిపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో మాట్లాడారు. టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ధాన్యం వచ్చిన వెంటనే కాంటా వేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. అనంతరం జయగిరి గ్రామంలోని నర్సరీను పరిశీలించారు. అవసరమైన మొక్కలను అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ విజయలక్ష్మి, ఏపీఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి



ఖిలా వరంగల్: ఓ ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం స్థావరంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేసి రూ.1.75 లక్షల విలువైన 50 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపారు. వరంగల్ ఉర్సుగుట్ట సమీపంలో నాని గార్డెన్ వెనుక భాగం ఎస్ఆర్ఆర్ తోటలోని ఓ ఇంటిపై టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు మంగళవారం ఇన్‌స్పెక్టర్ బాబులాల్ ఆధ్వర్యంలో దాడి చేశారు. 50 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు స్మార్ట్‌ఫోన్, ఆటో రిక్షా స్వాధీనం చేసుకున్నారు. నిందితులు హనుమకొండ రెడ్డి కాలనీకి చెందిన చిన్నాల రమేష్, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన నాంపెల్లి రాజు, దేశాయిపేటకు చెందిన మొగిలి అశోక్‌పై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు నిమిత్తం మిల్స్‌కాలనీ పోలీసులకు కేసును అప్పగించినట్లు సీఐ వివరించారు.

వాహనదారుడిపై కేసు

ఖిలా వరంగల్: ద్విచక్ర వాహనాన్ని అజాగ్రత్తతో నడుపుతూ ఓ వ్యక్తి గాయాలకు కారకుడైన వాహనదారుడిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం తెలిపారు. వరంగల్ శివనగర్‌కు చెందిన సోమిశెట్టి ప్రశాంత్ సోమవారం సాయంత్రం బైక్‌పై శంభునిపేట వైపు వెళ్తుండగా నలగంటి రాహుల్ తన ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపు తప్పి ప్రశాంత్‌ను ఢీకొట్టాడు. దాంతో ప్రశాంత్ తలకు గాయాలయ్యాయి. బాధితుడు ప్రశాంత్ ఫిర్యాదు మేరకు రాహుల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ యాత్ర



ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

రామన్నపేట / ఖిలా వరంగల్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్' యాత్రను చేపట్టారని పార్టీ నేత నవీన్ రాజు అన్నారు. నగరంలోని 23వ డివిజన్ ఇందిరాగాంధీ విగ్రహం నుంచి 25వ డివిజన్ పాపయ్యపేట చమన్ వరకు ప్రతీ ఇంటికి కరపత్రాలు పంచుతూ పాదయాత్రను మంగళవారం నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నవీన్ రాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలన చేస్తూ గిరిజన, బడుగు, బలహీన వర్గాలను వెనుకకు నెట్టేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కొత్తపల్లి శ్రీనివాస్, ఆకుతోట శిరీష్, తోట వేణు, మబ్బు ప్రవీణ్, బాషపాక సదానందం, కత్తెరశాల వేణుగోపాల్, జారతి రమేష్, గొండా రజిత, ఎలుగం లీలావతి, కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, బోగి సువర్ణ, ముష్కమల్ల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి



ఏడీఈకి నోటీసు అందిస్తున్న నాయకులు

హన్మకొండ: ఈనెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్పీడీసీఎల్ శాఖ గౌరవాధ్యక్షుడు జి.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు హనుమకొండ నక్కలగుట్టలోని టీజీ ఎన్పీడీసీఎల్ స్టోర్ ఏడీఈ కుమారస్వామికి సమ్మె నోటీసును మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కత్తెర్ల నాగేశ్వరరావు, జి.రాజు, కసబోయిన విజయ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దళారులకు చెల్లిస్తే అధికారులే బాధ్యులు



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వరంగల్: వరంగల్ ఇన్నర్ రింగ్‌రోడ్డు భూ సేకరణలో భాగంగా ఏనుమాముల శివారులో సేకరిస్తున్న భూముల పరిహారాన్ని కొందరు దళారులు, అధికారులు కుమ్మక్కై కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దళారులకు చెల్లింపులు చేస్తే అధికారులే బాధ్యులని ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు హెచ్చరించారు. భూపరిహారం చెల్లింపులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొని అసలైన బాధితులకు చెల్లింపులు చేయాలని కోరుతూ వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారదాకు తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు మంగళవారం మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మాదం తిరుపతి, తాటికొండ రవి, మాలోతు రాజేష్‌నాయక్, భాషిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

హసన్‌పర్తిలో వైభవంగా బోనాలు



హసన్‌పర్తి: మండల కేంద్రంలో రేణుకఎల్లమ్మ బోనాలు మంగళవారం రాత్రి వైభవంగా జరిగాయి. అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బోనాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని బోనం ఎత్తుకొని మహిళలను అనుసరించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వల్లాల రాజేందర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్, ఐనవోలు దేవస్థానం మాజీ ధర్మకర్త గిన్నారపు రవి, పీఏసీఎస్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, నాయకులు నడ్డునూరి నాగరాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనుచరులని రాయడం సరికాదు

హన్మకొండ చౌరస్తా: చిరు వ్యాపారుల మధ్య జరిగిన పంచాయితీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అనుచరులు తలదూర్చారని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, ఓ పత్రికలో రాయడాన్ని కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. హనుమకొండలోని అశోకా హోటల్‌లో మంగళవారం మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళాదేవి, మాజీ కార్పొరేట్లు తాడిశెట్టి విద్యాసాగర్, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బంక సంపత్, నలుబోలు సతీష్, అలువాల కార్తీక్, కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ స్వామికి అరటి పండ్లతో అలంకరణ



హన్మకొండ అర్బన్: నగరంలోని పద్మాక్షి కాలనీలోని హనుమద్గిరి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో స్వామికి మంగళవారం ఉదయం పంచామృత అభిషేకం, చందన సేవ నిర్వహించి అరటి పండ్లతో అలంకరణ చేసి హారతి సమర్పించినట్లు ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు భజన కార్యక్రమం నిర్వహించిన అనంతరం మాలధారులకు అన్నదానం (బిక్ష) ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో హనుమాన్ దీక్ష సేవ సమితి అధ్యక్షుడు గందె కృష్ణ, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, సభ్యులు దశరథ్ కుమార్, మాదాసు మొగులయ్య, గంద్రతి సుధాకర్, గంట సత్యం, సీతాసమ్మయ్య, శంకర్ పాల్గొన్నారు.

రైల్వే సేఫ్టీకి ప్రాధాన్యం ఇవ్వాలి



కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు



వరంగల్ రైల్వేస్టేషన్ ఎదుట..

కాజీపేట రూరల్: రైల్వే సేఫ్టీకి ప్రాధాన్యం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట ఉన్న రైలు ఇంజన్ వద్ద సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇటీవల వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాలకు కేంద్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి, నాయకులు కారు ఉపేందర్, ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, కోటి పాల్గొన్నారు.

రైల్వే ప్రైవేటీకరణను ఆపాలి

ఖిలా వరంగల్: రైల్వే ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శులు ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ రైల్వేస్టేషన్ ఎదుట సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపి కేంద్రం తీరును దుయ్యబట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్‌పాషా, రవీందర్, అశోక్, శ్రీశైలం, నరసయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ 71 జారీపై ఫార్మసిస్టుల హర్షం



నాయకులను సన్మానిస్తున్న జిల్లా బాధ్యులు

ఎంజీఎం: రాష్ట్రంలో ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా మార్పు చేస్తూ జీఓ నంబర్ 71ను ప్రభుత్వం జారీ చేయడంపై ఫార్మసీ ఆఫీసర్లు సంతోషం వ్యక్తం చేశారు. వరంగల్, హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వైద్యారోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాల్‌లో 'ఫార్మసీ ఆఫీసర్స్ పండుగ సంబరాలు' సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబును వరంగల్, హనుమకొండ జిల్లాల కమిటీ నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్‌బాబు, హనుమకొండ జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు ప్రకాష్, విజయ్‌కుమార్, ఇఫ్తార్ అహ్మద్, కోలా రాజేశ్‌కుమార్, అసోసియేషన్ వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు నార్ల వేణు, సుధాకర్‌రెడ్డి, కార్యదర్శులు అవినాష్, సతీష్, డెమో అశోక్‌రెడ్డి, పద్మజ దేవి, నాగమని, సూరయ్య, సూపరింటెండెంట్ అనిల్, యాదగిరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ మానస

వరంగల్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాలను కళాశాల డీన్ డాక్టర్ ఎ.వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.మానస తెలిపారు. వేలేరు మండలం శాలపల్లిలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో యూరియా వాడకం, సాగు ఖర్చు తగ్గించుకోవడం, రసాయన ఎరువుల వాడకం, నీటి వినియోగం, పంటల మార్పిడితో కలిగే లాభాలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. పంటల సస్యరక్షణ, పద్ధతులు, రైతుల సమస్యలను నివృత్తి చేసినట్లు పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి ఏ.కవిత, విస్తరణ అధికారి రాజశేఖర్, వేలేరు క్లస్టర్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

కేయూ రిజిస్ట్రార్‌కు సమ్మె నోటీస్



సమ్మె నోటీస్ ఇస్తున్న సీఐటీయూ బాధ్యులు

కేయూ క్యాంపస్: దేశవ్యాపితంగా ఈనెల 20న జరగనున్న సమ్మెలో కాకతీయ యూనివర్సిటీ ఉద్యోగులుగా తాము పాల్గొనబోతున్నామని తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ యూనివర్సిటీ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈమేరకు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రంకు మంగళవారం సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను టైంస్కేల్ ఉద్యోగులుగా మార్చి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీసం వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ యూనివర్సిటీ అధ్యక్షుడు మెట్టు రవి, బాధ్యులు దేశిని రవికుమార్, కచ్చకాయల చిరంజీవి, శోభన్‌కుమార్, దామెర రణధీర్, కృష్ణ, పల్లంరాజు, శోభ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ బాక్స్‌లో మంటలు



ఫ్యూజ్ బాక్స్‌లో నుంచి ఎగిసిపడుతున్న మంటలు

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ బాక్స్‌లో నుంచి మంగళవారం మధ్యాహ్నం మంటలు ఎగిసిపడ్డాయి. గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తెచ్చారు. విద్యుత్ సిబ్బంది అక్కడికి చేరకుని మరమ్మతులు చేసి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. వేసవి విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఈదురు గాలులతో ఆగమాగం



హసన్‌పర్తి: తెగిపడిన విద్యుత్ తీగలు



మడికొండ: విరిగిన చెట్టు వద్ద పోలీసు



దర్గా - ఫాతిమా రోడ్డులో నేలకొరిగిన చెట్టు

హసన్‌పర్తి: నగరంలో సోమవారం రాత్రి ఈదురు గాలులు, వర్షం కారణంగా తీవ్ర నష్టం సంభవించింది. హనుమకొండ - కరీంనగర్ ప్రధాన రహదారిలోని హసన్‌పర్తి సెంటర్‌లో ఆరు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దాంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆ ప్రాంతంలో ఓ ఆటోపై విద్యుత్ స్తంభం పడడంతో ఆటో ధ్వంసమైంది. ఈదురు గాలుల వల్ల విద్యుత్ శాఖకు సుమారు రూ.2లక్షల నష్టం జరిగింది. గాలుల కారణంగా మామిడి దెబ్బతిన్నది. హనుమకొండ - కరీంనగర్ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు నేలకొరిగాయని అధికారులు తెలిపారు.

తడిసిన ధాన్యం, విరిగిన చెట్లు

మడికొండ: సోమవారం రాత్రి గాలిదుమారంతో కూడిన వర్షానికి మడికొండలోని ప్రధాన రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధాన్యం, మక్కలు తడిసిపోయాయి. దాంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విరిగిన చెట్లను స్థానికుల సహాయంతో మడికొండ పోలీసులు తొలగించారు.

ఫాతిమా - దర్గా రోడ్డులో విరిగిన చెట్లు

కాజీపేట రూరల్: సోమవారం రాత్రి కురిసిన గాలి, వానకు కాజీపేట ఫాతిమానగర్ - దర్గా రోడ్డులో పలు చోట్ల రోడ్డుకు ఇరువైపులా చెట్లు విరిగిపడ్డాయి. దాంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఫాతిమా స్కూల్ వద్ద, బుడిగ జంగాల కాలనీ, ఇందిరానగర్‌లో చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడగా అంధకారం అలుముకుంది. దర్గా ప్రాంతంలో మంగళవారం ఉదయం 5 గంటలకు విద్యుత్‌ను పునరుద్ధరించారు.

ఈదురు గాలికి ఇల్లు ధ్వంసం

ఖిలా వరంగల్: సోమవారం రాత్రి విపరీతమైన ఈదురు గాలులతో కూడిన రాళ్ల వర్షానికి వరంగల్ 40వ డివిజన్ కరీమాబాద్ నానామియా తోటకు చెందిన సింగారపు కృష్ణ ఇల్లు కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న సింగారపు కృష్ణ, శ్యామ్‌కు గాయాలు కాగా, ఆస్పత్రికి తరలించారు.



నానామియా తోటలో వర్షానికి కూలిన ఇల్లు

భద్రకాళిలో కూలిన చలువ పందిళ్లు

హన్మకొండ కల్చరల్: సోమవారం రాత్రి గాలిదుమారంతో పాటు వర్షం కురవడంతో భద్రకాళి దేవాలయంలోని చలువ పందిళ్లు కూలిపోయాయి. ఈమేరకు మంగళవారం ఆలయ అధికారులు చొరవ తీసుకుని తిరిగి వాటిని మంగళవారం ఏర్పాటు చేయిస్తున్నారు.